విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 1, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

సీఎం చంద్రబాబుకు సమస్యల స్వాగతం

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాయచోటి నియోజక వర్గంలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ముఖ్య మంత్రి హెూదాలో తొలిసారిగా రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలానికి శనివారం నియోజక వర్గంలోని రైతులు ప్రజలు సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. వెలుగల్లు ప్రాజెక్టు పూర్తి చేశారు. కాలవలు అర్ధాంతరంగా దాదాపు పది సంవత్సరాలుగా పూర్తి చేయకపోవడంతో ఆయకట్టు రైతులకు నీరందడం లేదు. కాలువలు పూర్తిచేస్తే దాదాపు 20,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని రైతన్నలు కోరుతున్నారు. ఝరికోన నాగిరెడ్డి జలాశయం పనులు వరకు ప్రత్యేక నిధులు ఇస్తారని రైతులు ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. రాయచోటి పట్టణంలో

-5లో

సీఎం గారూ..రాయచోటి- సుండుపల్లి డబుల్ రోడ్డుకు...

మోక్షం ఎప్పుడు..?

- అర కొర పనులతో అర్ధాంతరంగా ఆగిన పనులు
- ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలతో ప్రాణాలతో చెలగాటం
- బిల్లులు రాకపోవడంతో పనులను ఆపేశామంటున్న గుత్తేదారులు
- అనుంపల్లి అటవీ ప్రాంతంలో కోతకు గురైన రోడ్డు
- శిబ్యాలలో అర్ధాంతరంగా ఆగిన కాజ్వే నిర్మాణం

విశాలాంధ్ర -సుండుపల్లె: సీఎం చంద్రబాబు గారూ...రాయచోటి సుండుపల్లె డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయండి అంటూ మండల ప్రజలు వేడుకుంటున్నారు, ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్నారు, రోడ్డు పనులు పూర్తి చేసి ప్రాణాలు కాపాడండి. రాయచోటి సుండుపల్లె మార్గం మధ్యలో అనుంపల్లి అటవీ ప్రాంతంలో కోతకు గురైన రోడ్డు వాహనాన్ని సైడ్ దింపాలంటే గుంతలతో భయం. శిబ్యాల ప్రాంతంలో దశాబ్దాల కాలం నాటి వంతెన కావడంతో నూతన కాజ్వే నిర్మాణా న్ని ఏర్పాటు చేస్తున్నారు. గుత్తేదారుడు వంతెన నిర్మాణానికి సుమారు పెట్టిన ఖర్చు 4 కోట్లపైనే బిల్లులు రావాల్సి ఉందని అర్ధాంతరంగా కాజ్వే నిర్మాణం పనులను ఆపివేశారు. గత ఐదు ఏళ్ల ప్రభుత్వ కాలంలో రాష్ట్ర పాలసీ విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల నుండి మండల కేంద్రాలకు రెండు వరుసల రోడ్డు మంజూరవడంతో గత వైసిపి ప్రభుత్వంలో రాయచోటి నుండి సుండుపల్లె భైరవగుట్ట వరకు డబల్ రోడ్డు పనులను అప్పటి పాలకులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు ఆర్ అండ్ బి అధికారులతో

-5లో

కామ్రేడ్ కె.సుబ్బన్న

జీవితం ఆదర్శం

నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కార్మిక, కర్షక కష్టజీవులకు అండగా జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన పీడిత జన పోరాటయోధుడు, అమరజీవి కామ్రేడ్ కె. సుబ్బన్న జీవితం ఆదర్శవంతమని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కామ్రేడ్ కె.సుబ్బన్న 18వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో సుబ్బన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ జీవితాంతం కార్మికుల, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టుగా, పీడిత జన పోరాట యోధులుగా చరిత్రలో చిర స్థాయిగా నిలిచారన్నారు. ఆలంఖాన్ పల్లెలో పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా, ఎస్సీ కాలనీ నిర్మాణంలోనూ, దండు, యానాది

వార్త-2లో

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

వార్త-5లో

గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

ఆథిత్యానికి సిద్ధమవుతున్న ఒబేరాయ్ హోటల్స్ సంస్థ : కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తుండగా.. మరోవైపు ఒబేరాయ్ సంస్థ ఆతిధ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో గండికోట పర్యాటక అభివృద్ధిలో భాగంగా సుప్రసిద్ధ ఒబేరాయ్ హెూటల్ నిర్మాణానికి సంబంధించి.. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జీ, సంబంధిత ప్రాజెక్టు అభివృద్ధి ఏజెన్సీలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"కు అతి చేరువలోనే.. జాతీయ రహదార్లు, రైలు మార్గం, విమానయాన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇన్ని సదుపాయాలతో భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ.. అధునాతన,

-5లో

డ్రైవింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- పులివెందుల: డ్రైవింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని మోటారు వాహనాల ఇన్‌స్పెక్టరు ఎంవి ప్రసాద్ అన్నారు. 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహన లైసెన్సు తప్పని సరిగా ఉండాలన్నారు. అలాగే సెల్‌ఫోన్‌లో లేదా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అధికలోడు ప్రయాణం కూడా నేరమన్నారు. ఇటువంటి వాటి వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కు ప్రభుత్వం ప్రతి ఏటా భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తోం దన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్‌పై అవగాహన కలిగి, అలాగే నియమ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరిం చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హాజీవలి, ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు డాక్టర్ శ్రీనిధి, ఎన్ శ్రీనివాసుల రెడ్డి, విజయలక్ష్మి, సూపరింటెండెంట్ ఆనందరావు పాల్గొన్నారు.

ముగిసిన పశు పక్షోత్సవాలు

విశాలాంధ్ర- రామాపురం : జనవరి 20 నుండి 31 వరకు మండలం లోని 13 గ్రామ పంచాయతీలలో పశు పక్షోత్సవాలు సందర్భంగా ఒక్కొక్క పంచాయతీలో రెండు గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించి నట్లు మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలకు విచ్చేసిన పశు రైతులకు పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగించి 1411 పశువులకు ప్రథమ చికిత్స అందించి 284 గర్భకోశ సమస్యలు ఉన్న పశువులకు చికిత్స అందించి2590 పశువులకు1171 దూడలకు 34680 గొర్రెలకు మేకలకు నటులు నివారణ మందు తాగించినట్లు ఆయన తెలిపారు.

కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల పరిధిలోని జ్యోతి కాలనీ వాసులకు శుక్రవారం హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పలుకూరి వెంకటరమణ ఆధ్వర్యంలో కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చగా అద్దాలు అవసరమైన వారికి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు పలుకూరి వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు శివాజీ, మణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

...జీవితం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి) కాలనీ స్థాపించడం లోనూ ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీలల్లో, మంగంపేట బైరటీస్ గనుల్లో, ఆర్టీసీలో ఏఐటీయూసీ కార్మిక సంఘం నిర్మాణం చేయడంలో, గండికోట ప్రాజెక్టు సాధనకు ఆమరణ దీక్ష చేసిన వారిలో ఒకడిగా, రామన పల్లెలో దళితులకు అండగా కూలీ రేట్లు పెంచడంలో క్రియాశీలక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. యువత పెడమార్గం పడకుండా సంక్రాంతి ఉత్సవాలు, బాల సంఘం ఏర్పాటు తదితర సామాజిక రాజకీయ చైతన్య కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సుబ్బన్న ఉద్యమ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఫాసిస్టు, విచ్ఛిన్నకర విద్వేషాలను నింపుతున్న బిజెపి యన్‌డిఏ ప్రభుత్వ చేష్టలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు రాజకీయాలలో కె సుబ్బన్న కుటుంబం ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, సుబ్రమణ్యం, చంద్ర శేఖర్, కేసీ బాదుల్ల, యు. మద్దిలేటి, నాయకులు మనోహర్ రెడ్డి, గౌస్, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, శివ శంకర్, పక్కీరప్ప చెంచయ్య, నాగరాజు, నరసింహులు, భరత్, మమత, అరుణ్, నరసయ్య, ఉదయ్, శాంతి, క్రాంతి, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలను పటిష్ట పరిచాలి : ఇన్సాఫ్

విశాలాంధ్ర- కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో మార్పు పేరుతో ఉర్దూ పాఠశాలల ఉనికి ప్రశ్నార్థకరంగా మారింది అనడానికి ప్రభుత్వం జారి చేసిన జివో నెం.117 మూలం గా ఉర్దూ భాషను అటకెక్కించే ప్రయత్నా నికి సవరణ లకు పూను కుందని ఈ విధానాలకు స్వస్తిపలకాలని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కేసి. బాదు ల్లా హితవు పలికారు. శుక్రవారం స్థానిక హోచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బాదుల్లా మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వమే ఉర్దూ భాషను రెండోవ అధికార భాషగా ప్రకటించిందని గుర్తు చేశారు. నేడు ఎన్ డి ఏ కూట మిలోని ఉర్దూ మైనార్టీ వ్యతిరేక శక్తులు ఉర్దూను పూర్తిగా కనమరుగు చేసి భూస్థాపితం చేసేందుకు ప్రయత్నిస్తు న్నాయన్నారు. పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు ఉర్దూ పాఠశాలలు ప్రత్యేక చోట ఏర్పాటు చేయాలని విన్నపాలను సూచనలు పెడచెవిన పెట్టి క్లస్టర్ విధానంలో అధికారులకు పాఠశాలలో ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు మెర్జి చేసి మౌఖిక ఆదేశాల దారి చేయడం మూలం గా ఉర్దూ పాఠశాలలు కుదించి ఉర్దూ భాష అస్తిత్వం ప్రయత్నం నిదర్శనం అన్నారు. ఉర్దూ పాఠశాలల్లో కనీస వసతులు లేవని ఉపాధ్యాయుల కొరతతో ప్రస్తుతం ఉన్నవారే అన్ని సబ్జెక్టులు బోధిస్తు న్నారని కొన్ని ఉర్దూ పాఠశాలల్లో ఒకే గదిలోనే ఒకటి నుంచి ఏడవ తరగతి తరగతులు నిర్వహిస్తున్నారని పాఠశాలలో తాగునీరు,వంటగది, మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అప్ గ్రేడ్ అయి ఖాళీగా ఉన్న దాదాపు వెయ్యి ఉపాధ్యాయ పోస్టులను త్వరలో నిర్వహించే డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశం లో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గౌస్, నగర ఉపాధ్యక్షులు ఎస్.హుస్సేన్ లు పాల్గొన్నారు.

మైనారిటీలపై ప్రభుత్వానికి కపటి ప్రేమ

విశాలాంధ్ర-చెన్నూరు : హజ్ హౌస్‌ను అడ్డం పెట్టుకుని కూటమి ప్రభుత్వం మైనార్టీలపై కపట ప్రేమ చూపుతోందని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు ఆరోపించారు. శుక్రవారం వారు చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ గురువారం ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు షరీఫ్, కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డిలు చెన్నూరు వద్ద నిర్మించిన హజ్ హౌస్ ను పరిశీలించి జగన్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సుమారు 26 కోట్ల రూపాయలతో హజహౌస్ నిర్మించారన్నారు. చెరువులు తలపిస్తున్న ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణం చేపట్ట డం ఏమిటని వారు ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీల పక్షపాతి కాబట్టి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకించారన్నారు. అదే కూటమి ప్రభుత్వం వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపడంతో బిల్లు ఆమోదం పొందడం జరిగిందన్నారు. దీంతో మైనారిటీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మీకు మీ ప్రభుత్వానికి నిజంగా మైనారిటీలపై ప్రేమ ఉంటే వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకంగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలన్నారు. రెడ్ బుక్కు రాజ్యాంగం అమలు చేస్తున్న మీరు 8 నెలల పాలనలో హజ్ హౌస్ ను ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని వారు ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు ఆపి అభివృద్ధిపై దృష్టి సారించాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో వైసీపీ మైనార్టీ నేతలు అన్వర్ భాష, అబ్దుల్ రబ్, సాదిక్,జమాన్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఏఈ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల విద్యుత్‌శాఖ రూరల్ ఏఈగా టి.చంద్రశేఖర్ శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఈయన కడప నుంచి పదోన్న తిపై ఇక్కడికి బదిలీ అయ్యారు. ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన విద్యుత్ సరఫరా కోసం అహర్నిశలు కృషిచేస్తానని స్పష్టం చేశారు. అలాగే రైతాంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తానని ఏఈ హామీ ఇచ్చారు.

చంద్రబాబు చెప్పిందొకటి.. చేస్తోంది మరొకటి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ముఖ్యమంత్రి చెప్పిందొ కటి చేసేది మరొకటి అంటూ మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను బాదడంలో అటు టిడిపి ఇటు వైసిపి రెండు ఒకటేనన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే చార్జీలు పెంచము, అదనపు పన్నులు వేయ మని జగన్‌రెడ్డి 2019 ఎన్నికల సందర్భంగా ప్రజల కు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మి ఓట్లు వేశార న్నారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పింది. మడమ తిప్పిందన్నారు. బాదుడు కార్యక్రమం ప్రారంభించింది. 5 ఏళ్ల పాలనలో దాదాపు లక్షా నలభై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపిందని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వస్తే అదనపు పన్నుల భారం వేయం,చార్జీలు పెంచం,ఇంకా తగ్గిస్తాం అని 2024 ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి నేతలు ప్రజలకు హామీ ఇచ్చారని, దీంతో ప్రజలు నమ్మి ఓట్లు వేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చింది.మాట తప్పింది. మడమ తిప్పిం ది. బాదుడు కార్యక్రమం ప్రారంభించిం దని ఎద్దేవాచేశారు. రాజధాని అమరా వతి ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని, ప్రస్తుతం రాష్ట్రంలో 4 జోన్లు వున్నాయని, 1వ జోన్ క్రింద పాత జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ ఉన్నాయని తెలిపారు. 2వ జోన్ క్రింద తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు, 3 వ జోన్ క్రింద గుంటూర్, ప్రకాశం, నెల్లూర్, 4 వ జోన్ క్రింద 4 రాయలసీమ జిల్లాలు, రాజధాని అమరావతి 3 వ జోన్ క్రింద వస్తుంద న్నారు. రాజధాని అన్ని ప్రాంతాలకు సంబంధించిం ది.అక్కడ విద్యా,ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వుంటాయని, కాబట్టి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని తులసిరెడ్డి వెల్లడించారు.

గండిమడుగులో పడి వ్యక్తిమృతి

విశాలాంధ్ర- గాలివీడు: ప్రమాదవశాత్తు కాలు జారి గండి మడుగు లో పడి బీహార్ కు చెందిన ధీరజ్ కేసరి(25) మృతి చెందాడు. ఎస్ఐ రామకృష్ణ కథనం మేరకు బీహార్ రాష్ట్రంలోని అరరియా జిల్లా గంజ్ తాలూకా పర్వహ గ్రామానికి చెందిన మహేందర్ కేసరి కుమారుడు ధీరజ్ కేసరి ఇటీవలే తూముకుంట సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో పనిలో చేరాడు. అయితే ఈనెల 29 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.45 గంటల సమయంలో తన స్నేహితుడు బచ్చన్ మండల్ తో కలసి గండి మడుగు లోని దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రక్కనే ఉన్న నీటి మడుగులో చేపలు పెట్టేందుకు ప్రయత్నించి ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి మునిగిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రెండు రోజుల పాటు గాలింపు చర్యల అనంతరం శుక్రవారం మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్పష్టం చేశారు.

చెత్తను చెత్త బండికే అందించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో నివసిస్తున్నటువంటివారు వారి నివాసాల్లోని చెత్తను చెత్త బండికే అందివ్వాలని, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పిలుపునిచ్చారు. శుక్రవారం 41 డివిజన్లో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమంలో ప్రజలకు ఆమె సూచించారు. అనంతరం డివిజన్లోని నివాస వీధులు తిరుగుతూ చెత్తతోనిండిన మురుగు కాలువలను పరిశీలించి, కాలువల్లో పేరుకు పోయిన వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానికులు. పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : బీసీ, ఈబీసీ వర్గాలు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు పొందేందుకు ఈ నెల 7వ తేదీ వరకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అర్హులు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని మున్సిపల్ కమీషనర్ శేషఫణి తెలిపారు. దరఖాస్తు నమోదు ప్రక్రియ ముగిసిన పిదప 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఇంట ర్వ్యూలు నిర్వహించి అర్హులను గుర్తిస్తామని ఆయన తెలిపారు. అనంతరం అర్హులకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరవుతా యని ఆయన వివరించారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయం మెప్మా విభాగంలో కార్యాలయ పని వేళల యందు సంప్రదించవచ్చునని శేషఫణి పేర్కొన్నారు.

కుష్టు నివారణపై అవగాహన

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో నల్లపురెడ్డి పల్లి, నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం కుష్టు నివారణపై అవగాహన కార్యక్రమా లు నిర్వ హించా రు. ఈ సందర్భంగా ఆయా ఆరోగ్య కేంద్రాల పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్యులు స్నేహ ప్రత్యూష, బాలాజీలు కుష్టు నివారణ గురించి విద్యార్థులకు వివరించారు. ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నట్లయితే అటువంటివారు వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. కుష్టు లక్షణాలు కలిగి ఉంటే వారికి ఉచిత వైద్య సహాయం అందించనున్నట్లు వారు వెల్లడిం చారు. కార్యక్రమంలో డిపిఎంఓ సుబ్బారెడ్డి, ఎంపిహెచ్ఈఓ సతీష్, కౌన్సిలర్లు సుమలత, భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర–సంబేపల్లె: విద్యార్థులు బాగా చదివి పదిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని, అందుకు ఉపాధ్యాయులు తమ తోడ్పాటును అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులతో మాట్లాడుతూ సంగ్రహణాత్మక పరీక్షలలో వచ్చిన మార్కు లు ఆధారంగా పదవ తరగతి విద్యా ర్థులను ఏ,బి,సి,డి గ్రూపులుగా విభజించి వెనుకబడిన వారు కూడా ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక ప్రణాళిక అనుసరించాలన్నారు. సంబేపల్లెలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యా యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నందు మెనూ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మర్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర–నందలూరు: మండలంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిని ఆలయంలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్కు పంచామృతాభిషేక ము, ఉత్సవమూర్తులకు అభిషేకం,మూలమంత్ర హోమము నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు అమ్మవారికి పుష్పయాగం నిర్వహించారు. రాజంపేట డి ఈ ఈ మిట్ట సురేంద్రనాథ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు, బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి, రాజంపేట డి ఈ ఈ సురేంద్రనాథ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీలు తుమ్మల భావన శ్రీధర్ ,నాయనపల్లి అనుదీప్,మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, బిజెపి నాయకులు హిమగిరినాథ్ యాదవ్, పోతురాజు మస్తానయ్య, ఆలయ అధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ, గెలివి నాగ సురేంద్ర కుమార్, మంచికంటి నారాయణ, గెలివి మల్లికార్జున శెట్టి, మేడ వెంకట కుమార్, ఎంబలూరు అనిల్ కుమార్, వల్లంకొండు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

జిల్లా అదనపు ఎస్పీ కె.ప్రకాష్ బాబు

విశాలాంధ్ర–కడప : క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా అదనపు ఎస్పీ కె.ప్రకాష్ బాబు పిలుపునిచ్చారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన "మొబలైజేషన్" కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలోశుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పరిశీలన వాహనంపై వెళ్లి ఏ.ఆర్ ప్లటూన్లను పరిశీలించారు. ఆతర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షించడంలో రాష్ట్రంలోనే జిల్లా పోలీసులకు మంచి పేరుందన్నారు. ఇందులో ఏ.ఆర్ పోలీసుల పాత్ర కీలకంగా ఉందన్నారు. ప్రస్తుతం జిల్లా ప్రశాంతంగా ఉందంటే గతంలో పని చేసిన అధికా రుల, సిబ్బం ది త్యాగాలే కారణ మన్నారు. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తోందన్నారు. మొబిలేజేషన్ ప్రక్రి యలో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేశారు. మొబిలై జేషన్లో ఫైరింగ్, టర్న్ అవుట్ అండ్ ప్రొఫిషియెన్సీ పే టెస్ట్, డ్రైవింగ్ లో ప్రతిభ కనబరచిన వారికి అదనపు ఎస్పీ (అడ్మిన్) బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, ఆర్.ఐలు ఆనంద్, వీరేష్, శివరాముడు, టైటస్,శ్రీశైల రెడ్డి, ఆర్.ఎస్.ఐ.లు, ఏ.ఆర్.సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ప్రజల పక్షమా! రియల్ ఎస్టేట్ మాఫియా పక్షమా

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉపముఖ్య మంత్రి, కడప మేయర్ తో పాటు వైసిపి అగ్రనాయకత్వం అంతా కలెక్టర్ ని కలిశారుంటే జిల్లా సమస్యల మీదనో, ఉక్కు ఫ్యాక్టరీ కోసం కలుస్తున్నారు అనుకున్నామని ఒక రియల్ ఎస్టేట్ అక్రమ వ్యాపారం కోసం కలవడం సిగ్గుచేటని ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి దుయ్య పట్టారు. కడప ప్రెస్ క్లబ్లో శు క్రవారం జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధ రియల్ ఎస్టేట్ మాఫియా నేషనల్ హైవే ని చెరబట్టి వాళ్ళ సొంత జాగీరైనట్టు స్వాధీనం చేసుకుని వెల్లు చేసి రోడ్డు నిర్మించింది అన్నారు. దీని మీద రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చొరవ తో అఖిలపక్షం ఏర్పడి మూడు సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్నామన్నారు. ఆనాటి వైసిపి ప్రజా ప్రతినిధులు రెవెన్యూ అధికారు లు పోలీసు వాళ్ళు రిజిస్ట్రేషన్ వాళ్ళు కుమ్మక్కయి ఈ అక్రమాలకు పాల్పడ్డారని తీవ్రంగా విమర్శించారు. ఎన్ని రోజుల తర్వాత ప్రస్తుత కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ హెచ్ అధికారులు ఆ రోడ్డుపై గోడ కట్టడాన్ని హర్షం వ్యక్తం చేశారు. అట్లాంటిది వైసిపి నాయకులు వెళ్లి భావన టౌన్ షిప్ కు అను కూలం గా, బుద్ధా రియల్ ఎస్టేట్ మాఫియాకును కూలంగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. అతి త్వరలో భావ న టౌన్షిప్ ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోతుందని, ఎట్టి పరిస్థితుల్లో భావన టౌన్షిప్ స్వాధీనాన్ని ఎవరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మక్బుల్ భాష సిద్ధ రామయ్య షాజహాన్ పాల్గొన్నారు.

చీనీచెట్లు నరికివేత..

విశాలాంధ్ర– తొండూరు: వైఎస్సార్ జిల్లా తొండూరు మం డలం ఇనగలూరు గ్రామంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు చీనీ చెట్లను నరికివేశారు. గ్రామంలో బాలఓబులరెడ్డికి చెందిన సుమారు రెండుసంవత్సరాల ప్రాయంగల 250దాకా చీనీచెట్లను ధ్వంసం చేశారు. గత కొంత కాలంగా గ్రామంలో టిడిపి ఆదిపత్యపోరు కొన సాగుతోంది. కదిరి దస్తగిరిరెడ్డి అలియాస్ బాబు, అలాగే బాలఓబులరెడ్డిల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఒకరిపై మరొకు దాడులు కూడా చేసుకు న్నారు. గత రెండు రోజుల క్రితం బైకుపై వెళ్తున్న దస్తగిరిరెడ్డిని ఓబులరెడ్డి వర్గీయులు వెంబడించి గాయపరిచారు. ఆ మేరకు బాలఓబులరెడ్డి వర్గీయులు బాల ఓబుళరెడ్డిపై స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై విచార ణ జరుగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. కాగా తాజాగా గురువారం రాత్రి కొంత మంది దుండగులు బాల ఓబుళరెడ్డి సాగు చేస్తున్న చీనీతోటలో డ్రిప్ పరికరాలను ధ్వంసం చేసి చెట్లను నరికివేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకేపార్టీలో ఇరువర్గాల మధ్య వర్గపోరు కొనసాగుతుండంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. పోలీసులు కూడా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇనగలూరు గ్రామంపై దృష్టి సారించారు. ఆ మేరకు పటిష్టమైన బందో బస్తును ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

చీనీచెట్లను నరికివేయడం అమానుషం: తమ తండ్రి సాగు చేస్తున్న చీనీ చెట్లను నరికివేయడం అమానుషమని ఇనగలూరుకు చెందిన బాల ఓబులరెడ్డి కుమార్తె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 29వ తేదీన తమ గ్రామానికి చెందిన దస్తగిరిరెడ్డి వర్గీయులు తమ ఇంటిపై దాడి చేశారన్నారు. తమ ఇంటిలో తమకు చెందిన 4తులాల బంగారు, కొంత నగలు కనిపించలేదన్నారు. తమ ఇంటిని జెసిబితో ధ్వంసం చేయాలనే కుట్ర జరుగు తోందని ఆరోపించారు. ఈ విషయమై స్టేషన్లో ఫిర్యాదు చేశానని, పోలీసులు కేసు నమోదు చేయకుండా అదిగో ఇదిగో అంటూ నాన్చుతున్నారని తెలిపారు. భద్ర తల దృష్ట్యా తమ ఇంటికి ఒక కానిస్టేబుల్ ను నియమించారన్నారు. శుక్రవారం రాత్రి తమ తండ్రి పొలంలో సుమారు 3ఎకరాలల్లో సాగవు తున్న దాదాపు 300 చెట్లను నరికివేశారన్నారు. వాళ్ల గొడవలతో తనకు సంబంధంలేదని, తన బంగారు నగదు ఇప్పించాలని, ఆ మేరకు పోలీసులను కోరుతున్నట్లు ఆమె వెల్లడించారు.

పొట్టిగారిపల్లిలో లేగ దూడల కార్యక్రమం మహోత్సవం

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ మండల పరిధిలోని తొట్టిగారిపల్లి గ్రామంలో శు క్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదే శ్ పశుసంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమములో 37 కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమంలో దూడలను పరిశీ లించి ఆరోగ్యవంతంగా ఉండే మొదటి బహు మతి రెండో బహుమతి మూడో బహుమతి దూడల యజమానులకు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శారదమ్మ జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరిం చారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రమణ య్య , కడప డీఎల్డీఏ డా. శరత్ కుమార్, డా. పవన్ కుమార్ , డా. హేమలత పశు సంవర్ధక శాఖసిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

ఫీజుల పేరుతో దొంగ ఉద్యమాలు ఆపాలి

విశాలాంధ్ర -రాజంపేట: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫీజుల పేర్లతో ఫిబ్రవరి 5న ఫీజు పోరు అని చేపట్టబోయే దొంగ ఉద్యమాలను ఆపాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవారం అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో 2000 కోట్లు బకాయిలు పెండింగ్లో పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలను నాశనం చేశారన్నారు. ఫీజు పోరు పేరుతో జగన్ రెడ్డి ధర్నాకు పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 16 లక్షల మంది విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇస్తే గత వైసిపి ప్రభుత్వం లో విడతలవారీగా తొమ్మిది లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడంతో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. దొంగ నాటకాలు ఆడితే జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులు తరిమి కొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలీ శివకుమార్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, శివ ప్రసాద్, మోబినిస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంతో పాటు ఆక్వా అభివృద్ధి కూటమి ప్రభుత్వం బాటలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని కోటపాడు గ్రామం స్టాకింగ్ పాయింట్ నందు సోమశిల బ్యాక్ వాటర్ దగ్గర చెరువులో మత్స్య శాఖ వారి ఆధ్వర్యం లో ప్రధానమంత్రి మత్స్య సంప్రదాయోజన పథకం కింద పి ఎం ఎం వై క్రింద శుక్రవారంసీడ్ స్టార్టింగ్ రెండు లక్షల చేప పిల్లలు వదలడం జరిగినదిరాష్ట్రంలో వ్యవసా యంతో పాటు ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి తెలిపారు. రెండు లక్షల చేప పిల్లలను అధికారులు మరియు ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలిసి వదలడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీనియర్ నాయకులు ఎస్వి రమణ , ఒంటిమిట్ట మండల తహసీల్దార్ వెంకట రమణమ్మ , మత్స్యశాఖ అధికారులు ఎఫ్ డివో కిరణ్ కుమార్, ప్రసన్న క్రాంతి, ఆర్ ఐ భాస్కర్ రెడ్డి ,రీ సర్వే డిటి స్వరూప,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసిం హారెడ్డి , తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండల సీనియర్ నాయకులు కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, మీనిగ వెంకటరమణ, నామాల వెంకటయ్య ,సాదు శ్రీనివాసులు ,మౌలాలి, ఆలూరు వెంకటసుబ్బయ్య ,ఎంపీ కృష్ణయ్య ,వినోద్ రెడ్డి ,మత్స్యశాఖ సొసైటీ నాయకులు రమణ ,చెన్నయ్య, కుడమలూరు గ్రామస్తులు వెంకటాయపల్లి రమణ ,ఇబ్రహీంపేట కొండారెడ్డి ,రమణ, చిన్న, పుల్లయ్య, పెంచలయ్య, శీను, నందానగర్ మల్లీ ,వెంకటయ్య, రోశయ్య ,కనకరాజు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో అభినందన సభ

విశాలాంధ్ర - రాజంపేట: హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభు త్వం ఇటీవల పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంతో కువైట్ నగరంలో ఎన్టీఆర్ సేవాసమితి, జన సైనికులతో కలిసి అభినందన సభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవా సమితి అభిమానులు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ నటనాపరంగా, రాజకీయపరంగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి పద్మ విభూషణ్ అవార్డు రావడం తెలుగు ప్రజలు మరిచిపోలేనిది అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు మరెన్నో రావాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. కువైట్ నగరంలో అందరూ కలిసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం విజయవంతం చేయడంతో పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టిడిపి కువైట్, హవల్లి గవర్నరేట్ కోఆర్డినేటర్ ఓలేటి ఓలేటి రెడ్డయ్య చౌదరి, కోడూరి వెంకట్,సుధాకర్, ఖాదరవల్లి, ఈశ్వర్ నాయుడు, ముస్తఫ్ ఖాన్, హర్షద్, మోహన్, హరి రాయల్ పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



విశాలాంధ్ర - మైదుకూరు : మెదుకూరు పురపాలక పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పాపబాయి గారి ఇమామ్ హుస్సేన్ అనే వికలాంగుడు కు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదం కారణంగా ఇంటి లోని వస్తువులన్నీ కాలిపోవడం సుమారు1,30,000 వేల రూపాయలు నష్టం వాటిల్లింది. ఇంటి లోని గ్యాస్ సిలిండర్కు మంటలు వ్యాపించి ఉంటే ఇంకా పెను ప్రమాదం జరిగేది. ప్రమాదం వల్ల ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటపడ్డారు. అగ్ని ప్రమాదం కారణంగా సర్వస్వం కోల్పోయిన ఇమామ్కుటుంబమును ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

దళిత ఎంపీడీవోపై కక్ష్య సాధింపు తగదు

నైతిక విలువలు కోల్పోయిన వైసీపీ ఎంపిటీసీలు- నిందితుల కోసం ఎంపీపీ వత్తాసు పలకడం అన్యాయం

విశాలాంధ్ర-గాలివీడు : దళిత ఎంపీడీవో పై దాడి చేయడమే కాకుండా సాక్షాత్తు మండల పరిషత్ సమావేశం లో కోర్టు పరిధిలోని అంశాలు ఎంపీడీవో పై నిందలు వేయడం సమంజసం కాదని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు పేర్కొన్నారు. శుక్రవారం గాలివీడులో వైకాపా ఎంపీటీసీ సభ్యుల తీరుపై టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత డిసెంబర్ 27వ తేదీన తన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవోపై వైసిపి నాయకులు అన్యాయంగా,అక్రమంగా దాడి చేశారని ఇది ఉద్యోగస్తులను బెదిరించడం కిందికే వస్తుందని తెలిపారు. ఈ దాడి సంఘటనపై పలువురు వైకాపా ఎంపీటీసీలు మరియు నాయకుల పై కేసులు నమోదైన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తుకుచేశారు. ప్రస్తుత ఎంపీటీసీలు ఎన్నిక కాలేదని అప్పట్లో టిడిపి నాయకులపై కేసులు బిల్లుల చెల్లింపులపై బెదిరింపులతో అప్రజాస్వామికంగా ఎంపిక అయ్యారని తెలిపారు. నిజంగా ఎంపీటీసీలకు నైతిక విలువలు ఉంటే వెంటనే తన పదవులకు రాజీనా మాలు చేసి తిరిగి పోటీ చేసి గెలవాలని సవాలు విసిరారు. సాక్షాత్తు మండల పరిషత్ అధ్యక్షురా లు ఎంపీడీవోపై దాడి చేసిన వారికి వత్తాసు పలకడం, సభలోని నిందితులు కోర్టు పరిధిలోని అంశాన్ని చర్చించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. బలవంతంగా కార్యాలయ సిబ్బందితో మినిట్స్ అజెండాలో నమోదు చేయించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు పరిధిలోని అంశాలను సభలో ప్రస్తావించడంపై కోర్టు ధిక్కారణ కింద పరిగణించి వెంటనే ఎంపిటిసిల సభ్యత్వాలను రద్దు చేయాల్సిందిగా వారు ఉన్నత అధికారులకు డిమాండ్ చేశారు. దళిత ఎంపీడీవోపై దాడిలో నిందితుడిగా ఉన్న వ్యక్తి మండల సమావేశంలో ఎంపీడీవో వెంటనే వెళ్లి పోవాలని దానికి మిగిలిన సభ్యులందరూ ఆమోదించడం కూడా అప్రజాస్వామికమని ఇలాంటి వారందరిని తక్షణమే బర్తరఫ్ చేయాలని సీఈఓకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, ప్రభాకర్ నాయుడు, భద్రప్ప నాయుడు, టిడిపి నాయకులు వీర రాఘవులు, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, రామనాయుడు, మీటే నాయక్, రామకృష్ణ, రెడ్డప్ప రెడ్డి, వెంకట శివారెడ్డి, కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట మండలాన్ని వణికిస్తున్న జ్వరాలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో గత రెండు వారాలుగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రజలు జ్వరాలబారినబడి వేలాది రూపాయలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఖర్చు చేసుకుంటున్నారు ముఖ్యంగా మలేరియా టైఫాయిడ్ డెంగ్యూచికెన్ గున్యా వంటి జ్వరాలు బారినబడి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు ఒంటిమిట్ట ,చెంచుగారిపల్లె చింతరాజు పల్లె పేన్న పేరూరు తప్పెటావారిపల్లె తదితర గ్రామాల్లో జ్వరాల బారిన బడి ప్రజలు అల్లాడిపోతున్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన చికిత్స లేక కడప తిరుపతి కర్నూలు వంటి సుదూర ప్రాంతాలకు లోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసిచికిత్స పొందుతున్నారు ముఖ్యంగా చికెన్ గున్యా జ్వరాల బారిన ప్రజలు జ్వరం తగ్గిన తర్వాత ఒళ్ళు నొప్పులతో అస్వస్థకు గురవుతున్నారు ముఖ్యంగా గ్రామాల్లో అపరిశుభ్రపు వాతావరణం ఎక్కువగా ఉండడంతో జ్వరాల బారిన పడి ప్రజలు ఇక్కట్ల గురవుతున్నారు జరాల విషయంపై ఒంటిమిట్ట ప్రభుత్వ వైద్యురాలు హేమ శ్వేతవివరణ కోరగా ఒంటిమిట్ట మండలంలో పలు గ్రామాల్లో జ్వరాలు ప్రబలిన మాట వాస్తవం అన్నారు జ్వరాలు సోకిన గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స చేస్తున్నట్టు చెప్పారు అంతేగాక జ్వరాలకు రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నట్లు పేర్కొన్నారు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడితే జ్వరాలు తగ్గుతాయి అన్నారు.

ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా సమితి నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని చిలకల బావి దగ్గర వున్న ఏఐటీయూసీ ఆఫీసులో శుక్రవారం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి. నిర్వహించారు. విలేకరుల సమావేశంలో కడప జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ కడప జిల్లా 4 వ మహాసభలు జనవరి 30, తేదిన కడప నగరంలో ప్రెస్ క్లబ్ నందు నిర్వహించడం జరిగింది. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. ఆధ్వర్యంలో కడప జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా అధ్యక్షుడు గా.వై. హరి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉద్దే. మద్దిలేటి. కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డి, బి.శంకర్ నాయక్, ఎల్లయ్య, చంద్ర, కడప జిల్లా సహాయ కార్యదర్శులుగా.వి. పుల్లయ్య, ఏ.నారాయణ, శ్రీనివాసులు, పీరయ్య, కడప జిల్లా కోశాధికారిగా సి.రెడ్డయ్య,17 మంది ఆఫీస్ బేరర్స్ తో పాటు 51 మంది కౌన్సిల్ మెంబర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు సాధించేందుకు పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ చలానాలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప జిల్లా వ్యాప్తంగా ఆటో కార్మికులకు సర్కిల్లో స్టాండ్లు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దే మద్దిలేటి. జిల్లా అధ్యక్షులు వై. హరి. జిల్లా సహాయ కార్యదర్శి వి.పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, జిల్లా కోశాధికారి రెడ్డయ్య. పాల్గొన్నారు.

వైద్య సేవలకు నిలయం ఆదర్శ విద్యానికేతన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గ అసెంబ్లీ కేంద్రం టౌన్ రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆదర్శ విద్యాని కేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అధినేత కంచిరాజు చంగల్ రాజు అద్వర్యంలో వైద్య సేవలకు నిలయంగా మారింది. చెన్ చెన్నై విజయ కార్పొరేట్ వైద్యశాల నుండి జనరల్ ఫిజిషియన్, దయాబెటాలజిస్ట్ అండ్ న్యూరో ఫిజిషియన్ ప్రముఖ డాక్టర్ పి.ప్రవీణ్ కుమార్ రెడ్డిని ప్రతి నెల మొదటి ఆదివారం పిలిపించి మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్య సేవలు అందిస్తుతున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ-499 రూపాయలు నిర్ణయించి అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించి విలువైన ప్రాణాలను కాపాడుతున్నారు. చెన్నై, బెంగళూరు,హైదరాబాద్ తదితర దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని వారికి మంచి అవకాశం కల్పించారు.వైద్యం కోసం కోడూరు నుండే కాక ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి వైద్యం పొందుతన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం

విశాలాంధ్ర-కడప వైవీయూ : రోడ్డు ప్రమాదాల నివారణలో యువత భాగసామ్యం కావాలని పెండ్లిమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మధు అన్నారు. రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్-1,4,7 అధ్వర్యం లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్.ఐ. మాట్లాడుతూ రోడ్డు భద్రత సమాజ భద్రత అన్నారు. ద్విచక్రవాహ నాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించాలని, నిర్ణీత స్పీడులో వెళ్లాలని, రహదారుల నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించా రు. ఎన్ఎస్ఎస్ వైవీయూ సమన్వయకర్త డా. ఎస్.వెంకట్రామిరెడ్డి మా ట్లాడుతూ రోడ్డు భద్రతపై యువతకు ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్ఎస్ఎస్ పీవో డా. కె. లలిత మాట్లాడుతూ మహిళలు వాహనాలు నడిపేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో డా.సునిత, ఎంబీఏ విభాగాధిపతి డా. పి.సరిత, డీన్ ఆచార్య వై. సుబ్బరాయుడు, సహ అచార్యులు డాక్టర్ ప్రభాకర్, డా.గంగయ్య, డా. రాజశేఖర్ పాల్గొన్నారు.

రూ. 25లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : బ్రహ్మంగారి మఠం మండలం పరిధిలోని మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల ఆయన సొంత పంచాయితీలో పలుగురాళ్లపల్లె సమీపంలో ఎర్రంపల్లి, ఓసి కాలని, బీసీ కాలనీలకు 25 లక్షల రూపాయలతో సిసి రోడ్లను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎల్ఎస్పి ఆయకట్టు చైర్మన్ లగసాని వీరయ్య యాదవ్, ఎల్ఎస్పి కమిటీ సభ్యులు కాంట్రాక్టర్ వేమిరెడ్డి ఓబుల్ రెడ్డి, పలు టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమం చేపట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యల్లటూరు సాంబశివారెడ్డి, టిడిపి యువ నాయకులు లగసాని, గంగరాజు రమణారెడ్డి, నాయకులు మేకల సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్, చౌదరివారిపల్లె ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పార్వేట తిరుణాల

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మజాతరలో శుక్రవారం పార్వేట తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ జాతర నెల రోజుల ముందు ప్రతి ఏటా పుష్యమాసంలో వచ్చే చొల్లంగి అమవాస్య తరువాత వచ్చే పాడ్యమి తిది రోజు ప్రతి ఏడాది మాఘ మాసంలో అమ్మవారి పూజారులు (యాదవులు) తమ ఇంటి నుంచి అమ్మవారి ప్రతిరూపాలైన కనులచీర, జాకెట్, వెండికళ్ళు కోరలు, అమ్మవారి, చిత్రకన్ను, సామాగ్రిని చెల్లు వంశీయులు గొల్లపల్లె అమ్మవారి ఇంటి నుంచి గురువారం అర్ధరాత్రి బ్యాండ్ వాయిద్యాల మధ్య అమ్మ వారికి చీరా సార తీసుకొని గంగమ్మదేవాలయంలో అప్పగించి శుక్రవారం తెల్లవారు జామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు అమ్మవారు దర్శమిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు అన్ని ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీంద్రబాబు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి పూజారులు గంగరాజు యాదవ్, దినేష్ యాదవ్లు పాల్గొన్నారు.

..మోక్షం ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి) కలిసి ఎంతో ఆర్భాటంగా సద్దికోళ్లవంక ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి రోడ్డును ప్రారంభించారు అయితే గత ఐదు సంవత్సరాలు పూర్తిగా గడిచిన అరకొర పనులతో అర్ధాంతరంగా రెండు వరుసుల డబుల్ రోడ్డు ఆగిపోయింది దీంతో ఈ ప్రధాన రహదారిలో రాయచోటి పట్టణానికి రాయవరం, పింఛ, మాచిరెడ్డిగారిపల్లి, గుండ్లపల్లి, చిన్నగొల్లపల్లి జి రెడ్డివారిపల్లి, తో పాటు సుండుపల్లె మండల ప్రజలు అనునిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో బస్సులు కార్లు ద్విచక్ర వాహనాలు తిరిగే మార్గం అధికంగా తిరిగే మార్గం కావడంతో రోడ్డు అర్ధాంతరంగా ఆగిపోవడం మధ్య మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో రోడ్డు గుంతలు ఉండటంతో ఒక వాహనం ఇంకో వాహనానికి సైడ్ ఇవ్వాలన్న ఇబ్బందికరంగా ఉండడంతో రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది,అప్పటి ప్రభుత్వ పాలకులు సకాలంలో బిల్లును చెల్లించి ఉంటే రెండు వరుసల రోడ్డు ఎప్పుడో పూర్తయి ఉండేదని చెల్లించకపోవడంతోనే అర్ధాంతరంగా అరకొర పనులతో ఆగిందని చెబుతున్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు వారి కుటుంబాలు అనాథలై ఉన్నారు,రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన ఎంతోమంది కాళ్లు, చేతులు విరిగి అవిటి వారిగా జీవనం సాగిస్తున్నారు ఇంకెంత మంది ప్రాణాలు గాలిలో కలవాలో అర్థం కాక మండల ప్రజలు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూటమి ప్రభుత్వంలోనైనా నిధులను మంజూరు చేయించి త్వరతిగతిన అరకొరగా ఉన్న రెండు వసుల డబల్ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

వెలిగించండి జ్ఞానదీపాన్ని ..విజేతలుగా నిలవండి

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. వర్లు

విశాలాంధ్ర-కడప వైవీయూ : మనిషి మెదడుకు పదివేల కోట్ల కంప్యూటరు శక్తి ఉంది, మీలో నిగూఢంగా ఉన్న శక్తిని తెలుసుకోండి. విశ్వసించండి మీరేం కావాలనుకుంటున్నారో నిర్ణయించుకొని జ్ఞాన దీపాన్ని వెలిగించండి. మీ జీవితాలతోపాటు సమాజంలోని వారికి వెలుగునివ్వండి అని హైదరాబాద్ వర్లూస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సక్సెస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, సాఫ్ట్‌స్కిల్ ట్రైనర్, పముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. వర్లు అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో మానసిక వికాస ప్రేరణ కార్యక్రమం ఏపీజే అబ్దుల్ కలాం ప్రాంగణంలోని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. వర్లు మాట్లాడుతూ జ్ఞానాన్ని ఉపయోగించుకున్నవారే గొప్పవారుగా నిలుస్తారన్నారు. సమాజం గుర్తించి, అభిమానించి గౌరవించాలంటే మన చేతుల్లోనే ఉందన్నారు. కాలయాపన లేకుండా కార్యోన్ముఖులు కావాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం అలవర్చు కోవాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ మేథో సమాజంలో జీవిస్తున్నాం. గొప్ప ఆలోచనలు చేసి వాటిని కార్యరూపం చేయగల అత్యున్నత శక్తి ఒక్క మనిషికి మాత్రమే ఉందన్నారు ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. కుల సచివులు ఆచార్య పుత్తాపద్మ, ప్రముఖ దంత వైద్య నిపుణులు డా. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సరైన దిశగా మళ్లించేందుకు వర్లులాంటివారు అవసర మవుతారన్నా రు. ఈ సందర్భంగా డా. వర్లును విశ్వ విద్యాలయం తరపున ఘనంగా సత్కరించి లలిత కళల శాఖ గీచిన వర్లు చిత్తరువును ఆయనకు బహుమతిగా అందజేశారు. ఈ సమావేశంలో డీన్లు, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు, బోధనేతర సిబ్బంది హాజరయ్యారు.

సీఎం చంద్రబాబుకు సమస్యల స్వాగతం

(మొదటి పేజీ తరువాయి) మౌలిక వసతులు సక్రమంగా అందక పట్టణ ప్రజలు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు సక్రమంగా లేక ప్రజలు ఇక్కట్ల గురవుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధులు ఇస్తారని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు. పట్టణం జిల్లా కేంద్రమైన పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదు. దీంతో నిరుద్యోగ సమస్య అధికంగా ఉంది. ఇక్కడ ప్రజలు బ్రతుకుతెరువు కోసం ఉద్యోగాలు లభించక గల్ఫ్ దేశాలకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. రాయచోటి పట్టణంలో నిరుద్యోగుల కోసం అనువైన ఫ్యాక్టరీని నిర్మించాలని, మెడికల్ కాలేజ్ మంజూరు చేయాలని, నిరుద్యోగులు కోరుతున్నారు. పట్టణానికి వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా వారానికి ఒకసారి ప్రజలకు నీరు అందిస్తున్నారు. ఈ నీటిని మూడు రోజులకు ఒకసారి వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గంలో మామిడి తోటల అధికంగా ఉన్నా యి. జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు రైతులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. కడప, బెంగళూరు రైల్వే లైన్ రాయచోటి మీదుగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు ముఖ్యమంత్రిని కోరుతు న్నారు. 008 నుంచి అసంపూర్తిగా ఉన్న బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి వరాలు ప్రకటిస్తారో వేసి చూడాల్సి ఉంది.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి/సంబేపల్లె: ఫిబ్రవరి 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం సంబేపల్లె మండలంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. హెలిప్యాడ్, ఎన్టీఆర్ విగ్రహం, ముఖ్యమంత్రి పర్యటించనున్న పలు ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్)యం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పి మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్, సీఎం సెక్యూరిటీ వింగ్ అధికారులు పాల్గొన్నారు.

వాసవి మాతను దర్శించుకున్న చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ అమ్మవారి శాల దేవస్థానం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరై శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. అంతకుముందు ఆలయ మర్యాదలతో మంగళ వాయిద్యాల మధ్యా చమర్తి జగన్ మోహన్ రాజు గారికి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంథ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు తుమ్మలపెంట ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పప్పిశెట్టి సుబ్రహ్మణ్యం, ఆదూరు లక్ష్మకర్న టం సుబ్రహ్మణ్యం,సని శెట్టి నరసింహ,సనిశెట్టి చలపతి, వాకాటి గోపాల్, మేడ ముని బాలకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు తుమ్మలపెంట రాము, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరు వేణుగోపాల్,మాజీ మండల అధ్యక్షులు కోపూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలీస్ శివకుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు,శంకర్ రాజు,రమణ రాజు, తదితరులు ముఖ్య నాయకులుపాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో యల్లటూరు: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మ

వారిశాలలో జరిగిన ఉత్సవాలకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నమ య్య జిల్లా జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతించి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటం మరియు తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గ్రంధే నాగసత్యనారాయణ, ఉపాధ్యక్షులు పప్పుశెట్టి సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు ఆర్యవైశ్య టిడిపి నాయకులు తల్లిశెట్టి రమేష్, బింగి హరిప్రసాద్, పపర్తి సత్యం, మంచుకంటి రవికుమార్, ఆదూరు లక్ష్మీ నారాయణ, నటకల రామకృష్ణ పాల్గొన్నారు

ఏసీబీ వలలో రెండు చేపలు

విశాలాంధ్ర -రామసముద్రం: అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం పోలీస్ స్టేషన్ లో రెండు రోజుల నుండి జరుగుతున్న ఏసీబీ సోదాలలో రెండు చేపలను ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. తిరుపతి ఏసీబీ డీఎస్పి జేస్సీ ప్రశాంతి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం కారణమైన లారీ విడుదల చేసేందుకు లారీ యజమాని మనోజ్ నుండి 70000రూపాయలు తీసుకుంటూ ఎస్సై వెంకటసుబ్బయ్య ఏసీబీకి పట్టు పడటం విదితమే కాగా అందులో మదనపల్లి రూరల్ సీఐ రమేష్ కూడా ఉన్నట్లు తెలిపారు. నిందితులు వెంకట సుబ్బయ్య రమేష్ లను నెల్లూరు ఏసీబీ కోర్టుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని ఈ అవినీతి అక్రమాలలో మరింత మంది విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మదనపల్లిలోని ఎస్సై వెంకట సుబ్బయ్య ఇళ్లలోనూ సోదాలు నిర్వహింహించినట్లు తెలిపారు. నియోజకవర్గం చరిత్రలోనే ఒక ఎస్సై ఒక సీఐ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టు పడటం తీవ్ర సంచలనంగా మారింది ఇప్పటికైనా పోలీసు అధికారులు తమ తీరు మార్చుకోవాలని ప్రజలు హితవు పలుకుతున్నారు.

..అభివృద్ధికి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి) విలాసవంతమైన, ఉల్లాసభరిత మైన సదుపాయాలతో.. స్టార్ హోటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబెరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగా నే ఆ సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్టు కన్సల్టెంట్ ఏజెంట్లతో సమీక్షించడం జరిగిందన్నారు. ఒబెరాయ్ హోటల్స్ ఏర్పాటులో భాగంగా... ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారు. వీటితోపాటు.. పర్యటకంలో ప్రత్యేక ఆకర్షణనిచ్చే వ్యూ పాయింట్స్, వివిధ రకాల క్రీడా ప్రాంగణాలు, జిమ్, స్విమ్మింగ్ పూల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే జోన్, ల్యాండ్ స్కేపింగ్, లైటింగ్, సీటింగ్, లాంటి రిజర్వాయర్ లో వాటర్ జెట్టీ లు, బోటింగ్ వంటి సదుపాయాల కల్పన కోసం రూపొందించిన ప్రణాళికలను.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒబెరాయ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివరించారు. కలెక్టర్ తో పాటు ఒబెరాయ్ హోటల్ గ్రూప్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జి, జమ్ములమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మల మడుగు తహ సీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఏపీటీడిసి ఎస్.ఈ. ఈశ్వరయ్య, ఎస్టేట్ ఆఫీసర్ రాం ప్రసాద్, సురేష్ కుమార్, శివ, సాజిద్ పాల్గొన్నారు.

ఆటోలు అధిక లోడుతో వెళితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఆటో డ్రైవర్లు కెపాసిటిసికి మించి అధిక లోడుతో వెళితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవీంద్రబాబు ఆటో డ్రైవర్లకు హెచ్చరికలు జారీచేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులను ఆటోలో తీసుకెళ్లేవారు జాగ్రత్తగా తీసుకెళ్లి పాఠశాలలో వదలాలన్నారు. ఆడపిల్లలను వేధిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. లక్కిరెడ్డిపల్లెలో ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపరాదని ఆటో స్టాండ్లో మాత్రమే ఆపాలన్నారు.

మిట్స్ కళాశాలకు

4 స్టార్ రేటింగ్ అందజేసిన విద్యా మంత్రిత్వ శాఖ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె, సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లోని ఇన్ని ట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ద్వారా క్యాంపస్లో ఇన్నోవేషన్ మరియు వ్యవస్థాపకతను పెంపొందించడంలో అత్యుత్తమ కృషి చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన విద్యా మంత్రిత్వ శాఖ వారు కళాశాలకు అత్యుత్తమ 4 స్టార్ రేటింగ్ (5 కుగాను) ను అందజేసి ఘనత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలోని ఇన్నోవేషన్ సెల్ మార్గదర్శకత్వంలో స్థాపించబడిన కళాశాలలోని ఐఐసి సెల్, విద్యార్థులు మరియు అధ్యాపకులలో ఇన్నోవేషన్, పరిశోధన మరియు స్టార్టప్ల సంస్కృతిని ప్రోత్సహించడానికి, వర్క్షాప్లు, భావజాల పోటీలు, వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమాలు మరియు స్టార్టప్ మెంటర్షిప్ సెషన్ల ద్వారా,మిట్స్ వర్ధమాన ఆవిష్కర్తలు విద్యార్థుల ఆలోచనలను ఆచరణీయ పరిష్కారాలుగా అభివృద్ధి చేయడానికి మరియు అమలు చేయడానికి ఒక మంచి పర్యావరణ వ్యవస్థను అందించినందుకు గాను ఈ గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. పరిశ్రమలు, స్టార్టప్లు మరియు పరిశోధనా సంస్థలతో సహకరించడం ద్వారా ఆవిష్కరణ రంగాన్ని బలోపేతం చేయడంలో తమ కళాశాల ముఖ్యమైన పాత్ర పోషిస్తూనే ఉంది అని, సామాజిక మరియు ఆర్థిక వృద్ధికి దోహదపడే విప్లవాత్మక ఆలోచనలను అభివృద్ధి చేయడంలో యువ మనస్సులకు మద్దతు ఇవ్వడానికి ఐఐసీ కృషిచేస్తుందని ఆయన అన్నారు. ఈ గుర్తింపు నకు దోహద పడిన అధ్యాపకులకు మరియు విద్యార్థులకు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల లు అభినందనలు తెలియజేసారు.

ఉదయించే విప్లవ సూర్యుడు గద్దరన్న

విశాలాంధ్ర- పీలేరు : ప్రజా యుద్ధనౌక గద్దరన్న 77 వ జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక బాస్ కార్యాలయం నందు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పల్లెపోగు హరినాధ ఆధ్వర్యంలో గద్దర్ అన్న జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసినటువంటి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ లు ముందుగా గద్దర్ అన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్లు మాట్లాడుతూ పాటలతో విప్లవాన్ని, మాటలతో చైతన్యాన్ని కలిగించే విప్లవ వీరుడు ప్రజా యుద్ధ నౌక గద్దరన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, పల్లె పోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ ,బాబు, మాలమహానాడు నాయకులు జెట్టి మల్లికార్జున, విజయ్, జెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన ఆదివాసి ఎరుకుల కులం వారి

హక్కుల కోసం కృషి చేస్తాం

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం అమర్నాథ్ రెడ్డి భవన్ పార్టీ కార్యాలయం నందు ఆదివాసి ఎరుకుల కులం సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ.. గురువారం గుంటూరులో ఆదివాసి ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహించారని, ఆ సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా కలిగిరి వాస్తవ్యులు అయిన వై, శ్రీనివాస్ వర్మ అనే తనను ఏపీ రాష్ట్ర ఆదివాసి ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగినదని అన్నారు, నాకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ఆదివాసి ఎరుకుల సేవా సంఘం నాయకులకు ,పార్టీ నాయకులకు, మిత్రులకు ,అభిమానులకు, నల్లాని వారి కుటుంబ పెద్దలకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకుంటూ నా వంతు కృషిగా ఆదివాసి ఎరుకుల కుల సంఘం వారికి వారి హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు .

శ్రీహరి మెడికల్స్ ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని హోమస్ పేటలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీహరి మెడికల్స్ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీహరి మెడికల్స్ అధినేతలు అంబూరి వంశీ, చెవిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ శ్రీహరి మెడికల్స్లో అన్ని రకాల జబ్బులకు సంబంధించిన మెడికల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. 24గంటలు సర్వీసు అందజేస్తున్నా మన్నారు. మెడిసిన్స్ కొనుగోలుపై 20శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పది వేల క్యూసెక్కులకు పెంచాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నేడు సంత గేటు వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ నందు సిపిఐ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి ఎల్ నరసింహులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల అభివృద్ధికి కీలక ప్రాజెక్టుగా ఉన్న హంద్రీనీవా సృజన స్రవంతి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని, హంద్రీనీవా కాలవ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులు నీటిని పెంచి,హంద్రీ నీవా కాలవకు సమాంతర కాలవ తీసుకొని రావాలని,మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న అధికారంలోకి వచ్చిన ఏ ఒక్క ప్రభుత్వం కూడా హంద్రీనీవా పనులు పూర్తి చేయలేదన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి రైతులు పట్టణ ప్రజలు, విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహా ధర్నా ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి,కార్యవర్గ సభ్యులు మాధవ్,రెడ్డి,తిరుమల మరియు గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం వేపుల బైలు గ్రామంలోని 33/11 కె.వి. ఉప విద్యుత్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడంతో గ్రామంలోని రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు పూల బుక్కేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, మహిళలు నల్లారి అభిమానులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. చంద్రశేఖర్ రెడ్డి, డి ఈ.ఈ శివయ్య, రూరల్ ఏఈ ఎస్ రామ్మూర్తి, అర్బన్ ఏఈ ఖాదర్ ఇలాహి,ఏఈ రఫీ, సుబ్రహ్మణ్యం,రాజశేఖర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అల్పాహార వితరణ

విశాలాంధ్ర- సందలూరు : లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు దివంగత అబ్బిగారి రాజేంద్రప్రసాద్ నాలుగవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అరవపల్లి ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణము నందు వారి కుటుంబీకుల సౌజన్యంతో సందలూరు లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహార వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్బిగారి వేణుగోపాల్, లయన్ కుర్రా మణి యాదవ్, లయన్ మన్నెం రామమోహన్, లాయర్ నరసింహులు, లయన్ రాజా చారి, గంధం గంగాధర్,గుండు సురేష్, ముమ్మడిశెట్టి రమేష్, గొబ్బిళ్ళ సుబ్బ రామయ్య. శ్రీరామ్ హరినాథ్. సునీల్ రెడ్డి. గురు ప్రసాదు, రామ్మో హన్ రెడ్డి. కానుకుర్తి వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో కాలనీలో అక్రమ నిర్మాణాలు తొలగింపు

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండల పరిధిలోని మడకలవారిపల్లె సర్వేనెంబర్ 953 955లలో అక్రమంగా నిర్మాణం చేపట్టిన రూములను మునిసిపాలిటీ రెవెన్యూ పోలీస్ అధికారులు శుక్రవారం తొలగించారు. సదరు ఎన్జీవో ఫ్లాట్ల లేఅవుట్ ప్రకారం ఉన్న రోడ్లను ప్రజాప్రయోజనాల కోసం వదిలిన స్థలాలను ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు ఆక్రమించినట్లు మున్సిపల్ అధికారులు దృష్టికి వచ్చింది ఆక్రమాల గురైన స్థలాలకు ఎవరికి ఎలాంటి ఇంటి పట్టాలుఇచ్చినట్లు రెవెన్యూ రికార్డులలో లేనందువలన ఆక్రమణ రూములను తొలగించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు 2022వ సంవత్సరంలో బద్వేల్ పోలీస్ స్టేషన్ నందు అక్రమ పట్టాల్లో నమోదైన కేసులో పోలీసు వారు నమోదు చేసిన వాంగ్మ లంలో ఈరోజు తొలగించబడిన స్థలాలు దొంగ పట్టాల నమోదు చేసినట్లు నమోదు కాపాడి ఉండడంతో తొలగించినట్లు తెలిపారు.

పట్టు వస్త్రాలను సమర్పించిన తెదేపా నేతలు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఉదయం తెల్లవారు జామునుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుప్రభాత సేవ కార్యక్రమాలతో పాటు కలశోత్సవము ఉత్సవాలతో అమ్మవారి శాల నుండి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జగన్మాత ఈశ్వరి దేవి ఆలయాన్ని ప్రత్యేకంగా దర్శించుకుని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమం చేపట్టారు. అనంతరం అమ్మవారి ఆత్మార్పణం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డితో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు కమిటీ సభ్యులు ఆలయ కమిటీ అధ్యక్షులు, బన్నూరు కృష్ణమూర్తి కలిసి అమ్మవారికి అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు శివ యాదవ్, లగసాని గంగరాజు, సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందన కార్యక్రమంతోనే తల్లి విశిష్టత

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని గుండాలపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని గాంధీనగర్ లో ఉన్న విజ్ డమ్ సిబిఎస్ఇ స్కూల్ లో శుక్రవారం తల్లికి వందనం కార్యక్రమాన్ని చేపట్టారు. విజ్ డమ్ సిబిఎస్ఇ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టి ప్రదీప్ తల్లికి వందనం ప్రాముఖ్యత, మరియు తల్లి విశిష్టత గురించి వివరించారు. నూతన విద్యార్థులకు అక్షర భ్యాసం నేర్పిం చారు. పాఠశాల విద్యార్థులచేత తల్లిదండ్రులకు పాదాబి వందనం చేయించారు. విజ్ డమ్ సిబిఎస్ఇ విద్యా సంస్థల అడ్మి న్ డైరెక్టర్ టి మదన్ మోహన్, ప్రిన్సిపాల్ టి ప్రియాంక, పాఠశా ల సిబ్బం ది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - ఖాజీపేట : అసాంఘిక కార్యకలాపాలు ప్రోత్సా హిస్తే కఠినచర్యలు తప్పవని ఖాజీపేట సిఐ మోహన్ హెచ్చరిం చారు. శుక్రవారం సాయంత్రం సీఐ మోహన్ ఖాజీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల దాబా, హెూటల్స్, లాడ్జిస్ ఒనర్స్ ను ఖాజీపేట పోలీస్ స్టేషన్ కి పిలిపించి, లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు, హెూటల్స్, దాబాలలో మద్యం డ్రింకింగ్, చేయడం వంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఎల్లమ్మ దేవత దేవాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి

విశాలాంధ్ర – కలికిరి : కలికిరి మండలం కే రెడ్డి వారి పల్లి గ్రామం కొత్తపల్లి గ్రామం నందు శుక్రవారం పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవాలయమును ప్రారంభించారు, ఈ నూతన శ్రీ ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవానికి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొత్తపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ రియాలిటి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: స్థానిక శివాలయం వీధిలోని నందిని క్లాత్ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన మహాన్ రియాలిటి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవం సంధర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, సినీహబ్ అధినేత బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహాన్ రియాలిటి డైరెక్టర్లు ఇరగంరెడ్డి అనుదీప్ రెడ్డి, ఎల్.సీ.పీ సునీల్‌కుమార్ రెడ్డి, పాతకోట శ్రీనివాసుల రెడ్డి, ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజర్ ఇరగంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరాంరెడ్డి, ఎల్‌సీపీ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డయాల్ బాగ్ వస్తు ప్రదర్శనను ప్రారంభించిన డీఎస్పీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: డయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేఎస్సీ డిగ్రీ కళాశాలలో డయాల్ బాగ్ వస్తు ప్రదర్శణ మరియు అమ్మకాల కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు డీఎస్పీ పుతి భావన ప్రారంభించారు. ఈ సంధర్భంగా సీఈఓ మీనా కొండారెడ్డి మాట్లాడుతూ దయాల్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ప్రొద్దుటూరులో ప్రతి ఏడాది సర్టిఫికెట్ కోర్సులు, టైలరింగ్, ఫైర్‌మేన్ ఆఫీస్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ కోర్సుల యందు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నేడు శనివారం సంధర్భంగా పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అధికారుల సూచనలు పాటించి

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : ఉద్యానశాఖ అదికారుల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఉద్యానశాఖ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ కెఎం యువరాజు,అసోసియేట్ శాస్త్రవేత్తలు జి సందీప్ నాయక్,వై మోహన్,జి రంజిత్ కుమార్,ఎంఎస్ ప్రీతి, దాసరాజు జయప్రకాష్ నారాయణవర్మ, తదితరులు రైతులకు దిశానిర్దేశం చేసి చైతన్యం తీసుకువచ్చారు. ఉద్యానశాఖ అద్వర్యంలో శుక్రవారం విపిఆర్ కండ్రిక గ్రామపంచాయతీ కేంద్రలోని రామాలయం వద్ద జరిగిన ఉద్యాన ప్రదర్శన మరియు రైతు సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడిలో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఆనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో చదువుతున్న 4 వ సంవత్సరం విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల్లోని ఉద్యాన పంటలపై అవగాహన కల్పించారు.ఈ సదస్సులో విపిఆర్ కండ్రిక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గంగరాజు పుష్పలత, ఉద్యానశాఖ అసిస్టెంట్ వెంకటభాస్కర్, ఆధర్శ రైతులు, ప్రకృతి వ్యవసాయ,రైతు సేవా కేంద్రం సిబ్బంది,ఉద్యాన కళాశాల విద్యార్థులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు నిర్వహణ

విశాలాంధ్ర – ఖాజీపేట : మండల కేంద్రమైన ఖాజీపేటలో ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల ఆర్యవైశ్య నాయకులు సుంకు సత్యనారాయణ శ్రేష్టి, మండల తెదేపా అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి తో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఇరగం రెడ్డి ప్రతాపరెడ్డి, నంద్యాల సుబ్బయ్య ,నాగపట్నం రామసుబ్బయ్య, గంగవరం ఆదినారాయణ రెడ్డి, ఎంపీటీసీ దుగ్గిరెడ్డి చంద్రభాస్కర్ రెడ్డి, దరిశ గంగిశెట్టి, మాకం రామకృష్ణయ్య, తాతా నరసింహారావు,ఆర్యవైశ్య మహిళ మండలి అధ్యక్షురాలు తాతా విజయలక్ష్మి, వాసవి క్లబ్ మెంబర్లు, గంగవరం కిషోర్ రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

ప్యానల్ కమిటీ చైర్మెన్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం

సమావేశం నుండి దిగిపోయిన మున్సిపల్ చైర్మెన్ లక్ష్మిదేవి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ బడ్జెట్ మరియు సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశంలో బడ్జెట్ అజెండాలోని అంశాలను పూర్తి చేసిన అనంతరం ప్రజా సమస్యలపై సాధారణ సమావేశపు అజెండా ప్రారంభించక ముందే సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి సభలో పేర్కొనడంతో ఎమ్మెల్యే సాధారణ సమావేశపు అజెండాలో ప్రజా సమస్యలున్నాయని వాయిదా వేయాల్సిన అవసరం లేదంటూ పేర్కొనడంతో చైర్మెన్ వైసీపీ కౌన్సిలర్లు సభ నుంచి వెళ్లిపోయారు. సమస్యలు పట్టించుకోని చైర్మెన్ అంటూ టీడీపీ కౌన్సిలర్లు చైర్మెన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కౌన్సిల్ సమావేశంలో ఉన్నా 19మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్యానల్ కమిటీ చైర్మెన్‌గా కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి ఎన్నుకున్నారు. అనంతరం సమావేశాన్ని కొనసాగించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ తన వార్డులో కాలువను ఆక్రమించుకొని సెట్ బ్యాక్ ముందుకు వేసుకున్నారని, రెండు, మూడు సమావేశాలు సభలో పేర్కొన్నప్పటికి చర్యలు లేవని అన్నారు. అందుకు కమీషనర్ సమాచారం ఇస్తూ అక్రమణలు అయితే ఏమి జరగలేదని, ఆయా రూంలకు కొలతలు జమ్మలమడుగు ఆర్డీఓ ఆఫీసు నుండి సైతం కొలతలు వేసి లిఖితపూర్వకంగా ఇచ్చారని, సెట్ బ్యాక్‌ల విశయంపై చర్యలు తీసుకుంటామని సభలో పేర్కొన్నారు. అనంతరం అజెండాలోని అంశాలను సభ్యులు ఆమోదించారు.

రుసుముల వసూళ్ళపై కమీషనర్ ఆరా

విశాలాంధ్ర –ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లి కార్జున పట్టణ పర్యటణలో భాగంగా పట్టణంలోని స్థానిక తాత్కాలిక కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలలో ఆకుకూరలు అమ్మే వ్యాపారుల వద్ద నుంచి వసూలు చేసే రుసుములు ఎంత వసూలు చేస్తున్నారు అన్నదానిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కూరగాయాల మార్కెట్ నందు వారికి కేటాయించిన స్థలంలో కాకుండా కింద వేసి వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్థులకు కింద వేయకుండా మీకు కేటాయించిన స్థలంలో వ్యాపారాలు చేసుకోవాలని, అలా చేయని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యాపారులకు తెలియజేశారు. అదేవిధంగా అనిబిసెంట్ క్రీడామైదానంలో నీటి సమస్య లీకేజీని తెలుసుకొని అక్కడ ప్రధానంగా ఏర్పడిన లీకేజి నుంచి వృధాగా పోతున్న నీటిని తాత్కాలికంగా వృధా కాకుండా మరమ్మత్తులు చేయించిన పనులను పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ వి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాశీకి మహా పాదయాత్ర

విశాలాంధ్ర– పులివెందుల: పులివెందులలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం నుంచి శనివారం ఫిబ్రవరి 01 తేదీన ఉదయం 3-30 నిమిషములకు కాశీకి మహా పాదయాత్రగా వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాశీ మహా పాదయాత్ర నిర్వాహకులు పులివెందుల కు చెందిన శ్రీ మద్భగవద్గీత ధర్మ ప్రచార సమితి మాజీ కార్యదర్శి, సలహాదారులు మాడూరు వెంకట శేషయ్య పేర్కొన్నారు. ఈ కాశి మహా పాదయాత్రలో తనతోపాటు పులివెందులకు చెందిన రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కసునూరు చెందిన శివయ్య గారి సాంబశివారెడ్డి, ఎర్రగుంట్లకు చెందిన వడు నూరు రవికుమార్ రెడ్డి, తొండూరు మండలం మడూరుకు చెందిన గొల్లపల్లి శ్రీనివాసులు ,ఎల్లనూరు మండలం పాత పల్లెకు చెందిన మిద్దె నారాయణరెడ్డి, తొండూరు మండలం తోడేవారిపల్లెకు చెందిన మోపురి శ్రీకాంత్ పలువురు భక్తులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. హిందూ ధర్మ పరిరక్షణ- దేశ రక్షణ, "ప్రపంచ శాంతి కోసం" ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పాదయాత్రలో పాల్గొన్నడానికి చాలామంది భక్తులు ఉత్సాహం చూపించారన్నారు.

. ఆశలన్నీ చంద్రన్న పైనే

చంద్రబాబు పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నేడు అన్నమయ్య జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

విశాలాంధ్ర –రాజంపేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తర్వాత ముఖ్యమంత్రి హెూదాలో టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా అన్నమయ్య జిల్లా ప్రజానికం వేయికళ్లతో అన్నమయ్య జిల్లాకు చంద్రన్న వరాలు కురిపిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా జిల్లాలను పునర్విభజన చేయడంతో అన్ని నియోజకవర్గాలకు అభివృద్ధి జరుగు తుందని ఆశించినప్పటికీ ప్రజలు ఆశలు మాత్రం నెరవేరలేదు. ఇటువంటి నేప థ్యంలో జిల్లా ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపు ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు రాజంపేట అంటే పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిన నగరంగా ఉండేది. నేడు ఆ పరిస్థితులు ఎక్కడ కనిపించడం లేదని చెప్పడంలో సందేహం లేదు. గతంలో రాజంపేట పర్యటనకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నియోజకవర్గ ప్రజానీకం కోరుతున్నారు. ప్రధానంగా రాజంపేట జిల్లా కేంద్రంగా చేస్తానని, మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతున్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

అన్నమయ్య జిల్లా రాయచోటి సంబేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

In the Court of The Hon□ble Principal District Judge, Kadapa.

M.V.O.P. No. 243/2024.

Atla Eshwar Reddy, S/o. Late Venugopal Reddy, 60 years, R/o D.No. 2-35-A, Pandillapalli Village, Kamalapuram Mandal, Kadapa District.,

V/s

Boggeti Srikanth Reddy, S/o. Jayarami Reddy, Owner of the Maruthi Car bering No. AP-07-DS-0229, R/at 2-158, Pandillapalli Village, Kamalapuram Mandalam, Kadapa District.,

---Respondent No.

NOTICE

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా పిటీషనరు రెస్పాండెంటు నెం.1 యొక్క కారు యాక్సిడెంటులో కలిగిన గాయములకు గాను, పిటీషనరు, పై రెస్పాండెంటు నెం.1 పైన నష్టపరిహారం కొరకు దాఖలు చేసిన పిటీషను వాయిదా 24.02.2025వ తేదీన ఉన్నది. కావున పై రెస్పాండెంటు నెం. 1 24.02.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు వకీలు ద్వారా గాని, లేక ఖుద్దున గాని పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపు కొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు,

టి. శ్రీనివాసులు రెడ్డి

అడ్వకేటు, కడప.

(సెల్ నెం. 98855 45672)

వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్ర మానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పూర్ణ కలశం తో స్వాగతం పలికారు. అనంతరం వాసవి మాత ఆత్మార్పణ హోమగుండం ప్రారం బించారు. అనంతరం అమ్మవారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాసులు, డిస్ట్రిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్, వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ ,దిండుకుర్తి నాగభూషణం, జోనల్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రొట్టెల వినోద్ కుమార్, వాసవి క్లబ్ సెక్రెటరీ మిట్ట మహేశ్వర్ గుప్త, క్లబ్ ట్రెజరర్ మెంటా హరికిషన్, వనిత క్లబ్ అధ్యక్షు రాలు మేడ రత్నాలు, సెక్రెటరీ మేడ సునంద, ట్రెజరర్ జూటూరు సుమలత, వనిత క్లబ్ సభ్యులు,వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

వాసవీమాత సేవలో ఎమ్మెల్యే

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చైతన్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ పర్వదినం నేపథ్యంలో శుక్రవారం కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్యరెడ్డి కమలాపురం పట్టణంలోని ఆర్యవైశ్య అమ్మవారిశాలలో జరిగిన ప్రత్యేకపూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ఆత్మార్పణ విశిష్టతను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా అమ్మవారి ఆత్మార్పణను గుర్తించడం ఆర్యవైశ్యుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమను తేటతెల్లం చేస్తోందని చైతన్య గుర్తుచేశారు.

టైలింగ్ పాయింట్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

విశాలాంధ్ర - వేముల : టెయిలింగ్ పాండ్ వ్యర్థాల వల్ల పూర్తిగా నష్టపోయామని మాకు న్యాయం జరిగేంత వరకు టైలింగ్ పాండ్ ఎత్తు పనులను అడ్డుకుంటామని యురేనియం టైలింగ్ పాండ్ బాధిత గ్రామాల ప్రజలు తెలిపారు. శుక్రవారం యురేనియం సంస్థ సీఎండీ డాక్టర్ సంతోష్ కుమార్ సత్పాటి కేకే కొట్టాల గ్రామ సమీపంలోని టెయిలింగ్ పాండ్ పరిశీలించేందుకు వస్తున్నాడని సమా చారంతో మబ్బుచింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకోవడంతో విషయం తెలుసుకొని టెయిలింగ్ పాండ్ పరిశీలనకు రాకుండా వెళ్ళి పోయారని బాధిత గ్రామాల ప్రజలు నిరసన తెలిపారు. బాధిత ప్రజల నిరసన తెలుసుకున్న సీఎండీ శుక్రవారం మధ్యాహ్నం బాధిత గ్రామాల ప్రతినిధులను పిలిపించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉన్న టైలింగ్ పాండును ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎత్తు పెంచేందుకు అంగీకరించమని బాధిత గ్రామాలైన కణంపల్లి, మబ్బు చింతలపల్లి భూములతో పాటు కేకే కొట్టాల గ్రామాన్ని పూర్తిస్థాయిలో తీసుకున్న తర్వాతే టైలింగ్ పాండ్ ఎత్తును ప్రారంభించాలని లేనిపక్షంలో ప్రతిఘటన పూర్తిస్థాయిలో ఎదురవుతుందని తేల్చి చెప్పారు. అనంతరం బాధిత గ్రామాల ప్రతినిధులతో కలిసి సీఎండి వినతిపత్రం అందజేశారు.

అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయ కుండా ఎప్పటి కప్పుడు పరిష్క రించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపల పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

పిడుగుపాటు బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో:

సంబేపల్లి మండలం, సోమవారం గ్రామానికి చెందిన శెట్టిపల్లి శంకరమ్మ మరియు శెట్టిపల్లి మల్లేశ్వరి గతంలో పిడుగు పాటుకు గురై మృతి చెందడం జరిగింది. దీంతో శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో బాధ్యత కుటుంబాలకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున ఎనిమిది లక్షల రూపాయల చెక్కులను మృతి చెందిన మహిళల భర్తలకు అందజేశారు.

విద్యారంగ పరిరక్షణలో ఎస్టీయు కృషి అభినందనీయం

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఎస్టీయు చేస్తున్న కృషి అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కడపలో ఎస్టీయు నాయకులు ఎస్టీయు సంఘ డైరీ మరియు క్యాలెండర్ అందజేసిన తదనంతరం గాలి చంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వాలేవైనా పాలకులెవరైనా ప్రభుత్వ విద్యను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప, అభివృద్ధి పరిచే దిశగా చర్యలు చేపట్టకపోవడం సరికాదన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ కారణంగా ప్రాథమిక విద్య ప్రమాదస్థితిలోకి వెళ్ళిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా గోరుచుట్టమీద రోకటిపోటులా మూడు కి.మీ పరిధిలోని పాఠశాలలన్నింటినీ విలీనం చేస్తామనడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విలీన ప్రక్రియను ఉపసంహరిం చుకోవాలన్నారు. అదే విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్ బిల్లులు, పీఆర్సీ, డి.ఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పన్నెండవ పీఆర్సీని నియ మించి, 30శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను అమలు చేయాల్సిందేనన్నారు. ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్న యాప్ లు, శిక్షణలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ రాజ, ఎఐఎస్ఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు వలరాజు పాల్గొన్నారు.

మౌలిక వసతులకై సీపీఐ పోరుబాట !

-ప్రభుత్వ లేఅవుట్‌లో సౌకర్యాలు మృగ్యం- అసంపూర్తిగా పక్కా గృహాలు

-టిడ్కో డిపాజిట్లు వాసప్ ఇవ్వాలి- 3న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు ప్రభుత్వ లే అవుట్‌లో మౌలిక వసతులు మృగ్యం కావడంతో లబ్దిదారులు ఎవ్వరూ అటువైపు కన్నెత్తి చూడడం లేదని వెంటనే ఇక్కడ అవసరమైన సౌకర్యాలను కల్పించాలని మండల సీపీఐ డిమాండ్ చేస్తోంది. 2014-2019 ప్రభుత్వ హయాంలో లబ్దిదారుల నుండి మూడు రకాల టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు రూ.500, రూ.12500, రూ.25000 వంతున వసూళ్లు చేశారు. అయితే అనంతరం వచ్చిన ప్రభుత్వం తాము ఉచితంగానే ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని ప్రకటించి డిపాజిట్ మొత్తాలను వెనక్కు ఇస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు చేయలేదని సీపీఐ గుర్తుచేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుండి గృహ నిర్మాణాలకు చెల్లించే రూ.1.80లక్షలు కాకుండా లబ్దిదారుల నుండి రూ.35వేలు వసూళ్లు చేసి గృహ నిర్మాణాలకు పూనుకున్న ప్రభుత్వం వాటిని పూర్తి చేయక, మౌలిక వసతులు కల్పిం చకపోవడంతో ప్రభుత్వ లేఅవుట్‌లో గృహ నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని సీపీఐ ఆవేదన వ్యక్తం చేసింది.ప్రస్తుత కూటమి ప్రభుత్వం పట్టణాల్లో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించడం హర్షనీయమే అయినప్పటికీ ప్రభుత్వ లేఅవుట్‌లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమని ఆ పార్టీ అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 3వ తేదీన స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట లబ్దిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు సీపీఐ శ్రీకారం చుట్టింది. కాలనీలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి పేదల సొంతింటి కల సాకారం అయ్యేలా చూడాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది. ఇక్కడ మౌలిక వసతులైన రోడ్లు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ వంటి వాటిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సీపీఐ కోరుతోంది.

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర -అట్లూరు: స్థానిక పోలీస్ స్టేషన్ ను బద్వేల్ రూరల్ సీఐ నాగ భూషణం యాదవ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను ఎస్సై రామకృష్ణ ని అడిగితెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతి భద్రతలపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది భాస్కర్,శీను, శేఖర్,చంద్ర ఉన్నారు.

వైభవంగా పదవి విరమణ మహోత్సవం

విశాలాంధ్ర -అట్లూరు : మండల పరిధిలోని కొండూరు సబ్ స్టేషన్ నందు అట్లూరు లైన్మెన్ గా బాధ్యతలు నిర్వహించి నేడుశుక్రవారం రోజు పదవీ విరమణ చేసిన బాలచంద్రాయుడుని ఘనంగా సన్మానించినట్లు మైదుకూరు సబ్ డివిజన్ ఈఈ భరణి కృష్ణ, డిఈఈలు కులయప్ప, రవిచంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వివిధ స్టేషనులకు చెందిన లైన్మెన్లు, బంధువులు, ఏఈలు బాలచంద్రాయుడిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈలు శివకుమార్, జై చంద్ర, హరికృష్ణ, చిన్నయ్య, సిఐటియు యూనియన్ నాయకులు నాయబ్ రసూల్, నాగ సుబ్బయ్య, రెడ్డిపల్లి సర్పంచ్ నాగ సర్సారెడ్డి, వరికుంట సర్పంచ్ రమణ, నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మునిరెడ్డి, పరమేష్ యాదవ్ (బాబా) ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, నీటి సంఘం అధ్యక్షుడు శివరాం రెడ్డి, మాజీ సర్పంచ్ నాగ లక్ష్మీ సర్సారెడ్డి, చిన్న మునయ్య, చిలిపి కృష్ణారెడ్డి, రామ సుబ్బారెడ్డి, మస్తాన్ యాదవ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.